# లోకం పోకడ



రచన : శ్రీ రాయప్రోలు వామనమూర్తి

'అమ్మా, పామే!' అన్నాడు నాగరాజుగారి అయిదేళ్ళ అబ్బాయి రవి. 'పామూ లేదు గీమూ లేదు. నన్ను పిలవకు. ఆ ఆట ఏదో నువ్వే ఆడుకో' అంది లోపల వంట చేస్తున్న తల్లి సుశీల.

'నిజమే! పామే' అన్నాడు గబగబా తల్లి దగ్గరకు వెళ్ళి పుస్తకాల్లో చూసిన పాము బొమ్మలా అభినయిస్తూ తల్లికి చూపించ సాగాడు.

'కుర్ర వెధవ - చెప్పేది ఏమిటో అర్థంగాక అదేమిటో చూసి వద్దామని చేస్తున్న పనిని అలాగే వదిలేసి గబగబా గదిలోకి వచ్చి చూసింది. ఓమూలగా సర్పం విప్పి మటం వేసుకునియున్న పామును చూడగానే సుశీల కాళ్లు చేతులూ గడగడ వణక సాగాయి.

తడబడు మాటల్తోనే 'ఏమండీ! పామండి' అంటూ మరో గదిలోవున్న భర్తను కేకేసింది సుశీల. 'పా... పామా!' అంటూ కంగారుగా భార్య పిలిచిన గదిలోకి వచ్చి చూసాడు. తన కళ్ళను తనే నమ్మలేకపోయాడు. మూడేళ్ళ లక్ష్మిని తీసుకొని ఎక్కడి సామానులు అక్కడే వదిలేసి పైకి వచ్చేసారు.

బి. బి. సి. వార్తలా ఆ కాంపౌండులోవున్న మిగతా నాలుగిళ్ళ వాళ్ళకి పాము సంగతి చెప్పేసి చక్కా వచ్చాడు రవి.

తలుపువేసి వచ్చిన వాళ్ళు, వెయ్యకుండా వచ్చిన వాళ్ళు అంతా పామును చూసారు. ఈ హడావిడికి యిరుగు పొర్గు ఇళ్ళ వాళ్ళంతా నాగరాజుగారింటికి నాగుపాము వచ్చిందట. చూద్దాం!' అంటూ వచ్చి కాంపౌండులో చేరారు.

ఈ జనంతో పాటు రోడ్డున పోయేవాళ్ళు వచ్చి చూచి 'అమ్మో! పెద్ద పామే! ఇలాంటి దాన్ని సినీమాల్లో తప్ప పైన మరి ఎక్కడా చూడలేదని కొందరంటే, కెమేరాతో క్లిక్ మనిపించాలని అన్న వాళ్ళే కాని చంపుదామన్నవాళ్ళు ఎవరూ లేరు.

ఇంతలో సైకిలుమీద వచ్చినాయన 'ఇప్పుడే రెండు వీధుల అవతల పాములవాణ్ణి చూసాను. వాడిని తీసుకువస్తే పట్టుకుంటాడు' అన్నాడు.

'బాగుందంటే బాగుందన్నారు. గబగబా ఒకాయన సైకిలు తీసుకొని అతను చెప్పిన వీధికి వెళ్ళి ఆ పాముల వాణ్ణి తీసుకు వచ్చాడు.

గెడ్డాలు, గిరజాలు, చంకలో ఓ సంచి, దండకు ఓ తెల్లటి దండకడియం ఉన్న ఒకడు 'ఏదీ-పాము ఎక్కడ;' అంటూ, ఏసమాటల్తో జనాన్ని తప్పించుకుంటూ ముందుకు వచ్చాడు.

'పాములవాడు వచ్చాడు' అంటూ పామున్న గదిని చూపించారు. గుమ్మం దగ్గరనుంచే లోపలికి తొంగిచూసి 'బాబూ! ఇది మల్లెనాగండి. సాన ముదరపామండి. ఇన్ని కుప్పలు ఉన్నాయికదా - అలాటి పాములు దీంట్లో ఉండ మంటే ఉండవా?' అన్నాడు వాడు.

'మరి వేగిరం వెళ్ళి పామును పట్టుకో!' అన్నారు

ఎవరో జనంలోనుండి. అలాంటి పామునుపట్టి సంపకూడదండి. సాన పాపం తగులుద్ది దూరనిగా ఏ అడవిలోనో వదలెయ్యాలి. అలా పామును పట్టుకు అడవికి వెళ్ళానను కోండి-నాకేటి కిడుతుంది బాబూ! నాపై ఆరుగురు ఆధార పడి వున్నారు. అలా నాలుగు వీధులు తిరిగి అడుక్కుంటే నా పొట్టకు నాలుగ్గింజలు దొరుకుతాయి' అన్నాడు.

'ఊరికే కాదయ్యా! ఓ పది రూపాయలు యిస్తాం' అన్నారు నాగరాజుగారు. 'బాబయ్యా! దానికి కిట్టదండి' అన్నాడు ఆ గిరజాలజుట్టు పాములవాడు, 'ఓ పదిహేను యిప్పించేస్తాం' అన్నారు గుంపులోనుండి మరొకరు.

ఆ పదిహేను రూపాయిలకు ఏటొద్దీ బాబూ! ఆ యిరవై యిప్పించెయ్యండి' అన్నాడు వాడు. 'సరేలే!' అన్నారు అంతా.

'జాగ్రత్త-జాగ్రత్త!' అన్నారు ఎవరో. 'ఆ పాము న్నేటి చేస్తాది బాబూ! ఈ ముక్క చూసారు. ఇది తెల్లీక్కవరండి. దీన్ని చూపేనంటే అంతపాము పిల్లిలా లొంగిపోద్ది!' అంటూ లోపలికి వెళ్ళి ఏం చేసాడో ఏమిటోగాని ఒకచేత్తో పాము నడుం దగ్గరా పట్టుకున్నాడు ఆ పాములవాడి చేతిలోని పామును చూడగానే జనం దూరంగా తప్పుకున్నారు.

వీధిల్లోకి తీసుకువచ్చి 'బాబయ్యా! దీని పొగరు చూపెడతాను' అన్నాడు. పామును వదలగానే మళ్ళీ పడగవిప్పి మటంపై నిల్చుని బుస్సు-బుస్సు మంటోంది. తువ్వాలుతో వాడు విసరినట్లు చేస్తుంటే తల అటు-ఇటు త్రిప్పసాగింది. 'బాబయ్యా! నాగమయ్యకు దణ్ణం పెట్టుకొని తమకు తోచింది వెయ్యండి బాబయ్యా!' అన్నాడు.

తలోకరు తమకు తోచింది వేసారు. కొంతమంది బియ్యం కూడా తెచ్చి పోసారు. అలా ఓ రెండు కేజీల బియ్యం, ఓ పది రూపాయిలుకూడా దొరికింది. నాగరాజుగారుకూడా తను యివ్వవలసిన యిరవై రూపాయిలు యిచ్చేసాడు.

'బాబూ! ఈ బాబును సంచిలో పెట్టేస్తానండీ' అంటూ చటుక్కున చేతిని పైకి తీసాడు. వేలిపై రక్తం వస్తోంది. మరోచేత్తో గట్టిగా ఆ వేలును పట్టుకున్నాడు.

'అయ్యో-అయ్యో... పాములవాణ్ణి పాము కుట్టేసింది' అంటూ బాధ పడసాగారు. మరేం పరవాలేదమ్మగారూ! నా దగ్గర మణి వుందండి. అది పెట్టేనంటే యిసం యిట్టే లాగేద్ది!' అంటూ సంచికున్న మరో జేబులోంచి నల్లటి బిళ్ళ లాంటిది పైకి తీసి ఆ నెత్తురు మీద అంటించాడు. అలా అది అంటుకు పోయింది.




మేము అతి నూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసమగు అత్యాకర్షణీయముగా. నేత్రానందకరమైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లను తయారించుచున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లయి చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

BHAVANI - 638 301.

P. B. No. No. 38 Phone No. 2465

'చూసారా బాబు! అది యిసం లాక్కొనేవరకు మణి వదలదండి. ఇలాంటివి లేకపోతే మేం బ్రతగ్గలమా అండి. కాస్త మజ్జిగనీళ్ళు తీసికొద్దురూ!' అన్నాడు పాములవాడు.

ఎవరో గబగబా చిన్న గిన్నెతో మజ్జిగ తెచ్చి వాడికిచ్చారు. చూడండి బాబూ! యిసం లాగి మణి ఎలా పడిపోయిందో! ఈ మజ్జిగలో వేస్తే ఈ మణి యిసం కక్కేస్తుంది' అంటూ ఆ మజ్జిగలో దాన్ని పడేశాడు.

'చూడండి బాబూ! ఎలా బుడగలు వస్తున్నాయో... మజ్జిగ నీలం రంగుగా వచ్చినట్లు లేదూ?' అంటున్నాడు వాడు. కాని నిజంగా బుడగలు వచ్చినట్లు లేదు. మజ్జిగ నీలం అయినట్లు లేదు. కొంత మంది 'ఔను-ఔను' అన్నారు.

'ఏమయ్యా! ఆ మణిని కానే అమ్ముతావా?' అంటూ అక్కడ నిల్చున్నవాళ్ళలో ఒకాయన అడిగాడు. 'అమ్మో-అమ్మను బాబూ! నాకాడ వుండాలి. తెల్లారి లేస్తే యిటువంటివి మా కంట బడినప్పుడు యిది వుండాలి బాబూ! అయినా మీలాంటి పెద్దోలికాడ యిలాంటి వుంటే నల్గురికీ సానా మంచిది. ఫలానా పాములవాడు యిచ్చి వెళ్ళాడు అనైనా పేరు వుంటుంది. మీరిచ్చే డబ్బులు ఇయాళే అయిపోతాయి కాని, యీ మణి మాత్రం సానా రోజులుంటుంది బాబూ!' అన్నాడు.

'వీడు డబ్బులకయితే అమ్మేలా వున్నాడు!' అన్నారు ఎవరో దీని ఖరీదు ఎంత?' అన్నాడు ఒకాయన. 'ఎంతేటి బాబూ, దీని విలువ...దీని విలువ ఎంతయినా చెప్పొచ్చు! మీలోంటి పెద్దోరు దగ్గర మాట్లాడలేను బాబూ! మీ పేరు చెప్పుకొని మా కుటుంబం ఓ పూట కడుపునిండా భోజనం చేస్తాం. ఓ పదిహేను యిప్పించండి బాబూ!' అన్నాడు.

'అమ్మో, పదిహేనా!' అన్నాడు. మరో ఆయన పది రూపాయల కాగితం యిచ్చి మణి కుంకంలో వుంచండి. మైల గాలి సోకనీయకండి. ఇది తెల్లీశ్వరండి. దీన్ని భద్రాచలం అడవుల్లోంచి తెచ్చాను బాబూ! ఈ రెండు జాగ్రత్తగా వుంచండి' అంటూ చిన్న కాగితంలో చుట్టి ఏదో చదివినట్లు చేసి నుదిటిని తాకించుకు యిచ్చాడు.

'తేలు కరచినా ఈ మణిని కుట్టిన చోట అంటించండి. ఇసం లాగేసిందంటే అదే రాలిపోద్ది దొరా! ఈ వేరుముక్క అరగదీసి కుట్టిన చోట రాయండి బాబూ!' అంటూ కాస్త ఉపోద్ఘాతం లాంటి ఉపన్యాసం యిచ్చాడు.

మణితోపాటు వేరుముక్క ఫ్రీగా యిస్తున్నాడు. మరో నలుగు రైదుగురు గబగబా మణులు కొన్నారు. వాడు వచ్చినపని అయినట్టుంది. మూటా ముల్లె సద్దుకుని అంద రకూ దణ్ణాలు పెట్టుకుంటూ అక్కడ నుంచి కదిలాడు వాడు. మిగతా జనం వాడు వెళ్ళగానే వాడిసంగతి, పాము సంగతి చెప్పుకుంటూ వెళ్ళిపోయారు.

'ఒరే నాగరాజూ!' అంటూ గేటు తోసుకుంటూ లోపలికి వస్తున్నాయనను చూసి 'నువ్వేనా రామనాథం! రారా' అంటూ చేయి ఊపాడు నాగరాజు. అప్పటికే నాలుగైదు వాటాల వాళ్ళు పొద్దున్న పాము సంగతే యింకా కథలా చెప్పుకుంటున్నారు.

'ఏరా, ప్రొద్దున్నే మీయింటికి పామొచ్చిందట. దాన్ని చంపేశారా లేదా?' అన్నారు రామనాథంగారు.

'అమ్మో...మామోలు పామనుకున్నావేమిటిరా? అది నాగుపాము. ఇంత సర్పం అదీను. అవునండి-అన్నయ్యగారని ఒకరు, బాబయ్యగారని ఒకరు ఆయన వద్ద వున్న చనువుకొద్దీ అక్కడవున్న ఆడవాళ్ళు చెప్పుకు పోసాగారు.

'అవునండి అంకుల్! మేమూ చూసామని కొలిచారంటే, ఇంత సర్పం ఎత్తిందండి తాతయ్యగారూ!' అని మరికొంతమంది పిల్లలు చెప్పసాగారు. 'అంతా విన్నాక దాన్ని ఏం చేస్రారా మరి?' అన్నారు రామనాథంగారు.

'పాములవాణ్ణి పిలిపించి పట్టించేమురా! ఇరవై రూపా

బపితావారి...
ప్రతేక తయారింపులు
* సీఫోర్ * చూన్ర్తీ
* తావ్‌టూ * సెలెక్టెబన్
* దట్ సెలక్షన్.
Phone : 22909
BAPITA KNITTERS
Lakshmi Nagar, Tirupur-638 602

యలు కూడా యిచ్చారు అన్నయ్యగారు!' అంది సుశీల. ఈ వీధిలో వాడికి వంద వరకు దొరికులిటాయి బాబాయి గారూ! మీ అల్లుడు మణికూడా కొన్నారు. దాంతో వాడు చిన్న వేరుముక్క కూడా యిచ్చాడు' అంది సరోజని.

'మణి వేరు యిచ్చాడా? బలేగా వుందే! పొట్టిగా, గిర జాల జుట్టు వున్నవాడేమి కాదుకదా?' అన్నారు రామనాథం గారు. 'ఔనురా వాడే! నీకెలా తెలుసేమిటిరా?' అన్నారు నాగరాజుగారు.

'వాడైతే పొట్ట కూటికోసం ఇలా మోసం చేస్తుంటాడు. మొన్న మా పేటలో కూడా ఒక యింటి గేటు దగ్గర ఉద యాన్నే వీడు తచ్చాడి ఆ యింటివాళ్ళు లోపలికి వెళ్ళగానే సంచిలోంచి పామును తీసి, గేటుతీసి యింట్లోకి వదిలాడు. ఆ పాము మెల్లిగా ఇంట్లోకి వెళ్ళి మిమ్మల్ని అల్లరి పెట్టించి నట్లే వాళ్ళను అల్లరి పెట్టింది.

ఆ ప్రక్క వీధిలోవున్న వీణ్ణి తీసుకువచ్చి పామును పట్టించి డబ్బులు యిచ్చారు. 'మణి, వేరు అంటూ వుండ గానే ఎవరో-ఏమిటో చూద్దామని వచ్చిన ఒకాయన ముందు కొచ్చి 'ఓరి వెధవా! మళ్ళీ వచ్చావా?' అంటూ అంతకు క్రితం ఇలా వీడు చేయడం. ఆ రోడ్డున ఆ సమయంలో పోయేవాళ్ళు చూసారు. అంతే-వాణ్ణి పట్టుకు నాలుగు తన్నేరు' అన్నాడు.

'అవునురా రామనాథం! నువ్వంటే జ్ఞాపకం వచ్చింది, ఎందుకోగాని గదిలోంచి వరండాలోకి వచ్చాను. ఎవరో గేటు దగ్గరనుండి అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోవడం కన్పించింది. ఎవరు వారంటే మాట్లాడలేదు. అయితే అది వాడేనన్న మాట!'

'వాడేనన్న మాటేమిటిరా. నూటికి నూరు పాళ్ళు వాడే. మరి ఆ మణి, ఆ వేరు ఏమిటి అన్నయ్యగారూ!' అంది సుశీల.

'అది నిజంగా మణి అనుకున్నావా? అవి నల్లజారుడు పిక్కలని మానాన్నగారు అంటుండేవారు. ఆ వేరు అలాంటి బాపతే!' అన్నారు లేస్తున్న రామనాథంగారు.

'అయ్యో ఎంత మోసం! నిష్కారణంగా డబ్బంతా వాడి పాలు చేసామే!' అన్నారు రుక్మిణమ్మగారు. వాడి పాలు చేయడమేమిటి? నేటి లోకం పోకడ యిదే! తెల్లారితే చాలు - ఒకర్ని ఎలా మోసం చెయ్యాలన్నదే ధ్యేయం!' అన్నారు రామనాథంగారు.

'అయ్యో-అందరం ఒకేసారి మోసపోయాం. పదిసార్లు అలా అనుకున్నా లాభం లేదు' అంటూ అందరూ అక్కడ నుంచి లేచి వెళ్ళిపోయారు.

With best compliments from :

మా ప్రత్యేక తయారింపులు :-

- 100% ఫైన్
- జనత ఫైన్
- రాకెట్ ఇంటర్‌లాక్
- 100% రిబ్ బ్రీఫ్స్
- పాయలీ ఫైన్
- ట్రంక్స్
- మమతా ఫైన్

R.K.S. KNITTINGS TIRUPUR

Trade Mark
Regd. No. 342215

ISI
IS : 4964-80

Phone : 22016

R. K. S. Knittings
43 Cauvery St, Odakkadu, TIRUPUR-638 602.